REGD. No. HNL 18 ESTD. 1930 12-7-1991 శుక్రవారం రు. 1-50 లు

# జమీన్‌రైతు

సంపుటి: 63 సంచిక 28 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

:-: శుభాకాంక్షలు :-:
ఫిన్లాండులో జరుగు వెటర్నా అస్సెటిక్స్‌లో
పాల్గొనడానికి వెళ్తున్న
డా॥ యం. శ్రీధరరావుగారికి
మా శుభాకాంక్షలు
కొ పేరియర్ డి. సి. హరిబాబు

# చెన్నా వైఎస్ స్పర్ధలతో అసమ్మతిహతం

ముఖ్యమంత్రిపీఠ కారాలు మిరియాలు నూరుతున్నా డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి. చెన్నా ఎందు రాజకీయాలంపట్ల చిట పటలాడుతున్నారు ముఖ్యమంత్రిపై అసమ్మతి రాజేసిన మొదటగా ప్రయోగించాలని సంసెద్ధిన రాజశేఖరరెడ్డికి చెన్నారెడ్డి భోంజీ ఎదురు కల్పిస్తున్నది. ఇప్పుడు కానే అస్త్రం సంధించినా, అది చచ్చిన పాములాంటి చెన్నారెడ్డికి ప్రాణం పోసి నట్లవుతుందని ఆయన భయపడు తున్నారు. చెన్నాతో చేతులుకలపడం ఆయనకు సుతరామూ ఇష్టంలేదు తనను కలుపుకొని, ముఖ్యమంత్రికి షాక్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలని చెన్నారెడ్డి చేస్తున్న ప్రయత్నాలను రాజశేఖర రెడ్డి ఎప్పటి కప్పుడు నిరోధిస్తున్నారు.

ఈ పరిణామాలు ఒకరకంగా ముఖ్య మంత్రికి లాభిస్తున్నాయి. చెన్నారెడ్డి రాజశేఖరరెడ్డి గ్రూపులమధ్య స్పర్ధలు వున్నంతకాలం ముఖ్యమంత్రికి అసమ్మతి బెడదేవుండదు. అందువల్లే ఆయనఎందు రాజకీయాలనుచూసి చలించడం లేదు. అసెంబ్లీ సమావేశం ప్రారంభానికి కొద్దిగా ముందుగా మంత్రివర్గ విస్తరణలు జరిపి, కార్పొరేషన్ పదవుల పంపకం పెట్టి ఎమ్మెల్యేలను సంతృప్తిపరచు చేయాలని ముఖ్యమంత్రి తంటాపెడుతున్నారు. దానివల్ల మెజారిటీ ఎమ్మెల్యేలు తనపక్షం నిలబడ గలరని ముఖ్యమంత్రి భావన. పదవుల పంపకంద్వారా రాజశేఖరరెడ్డిని సైతం తృప్తిపరచే ప్రయత్నం చేయవచ్చు, తద్వారా అసమ్మతి యత్నాలను రావు దెబ్బ తీయగలనన్నది ముఖ్యమంత్రి ఆలోచనని పరిశీలకులు భావిస్తున్నారు.

రాజశేఖరరెడ్డికి కూడా ఇప్పుడిప్పుడే అసమ్మతి మొదలుపెట్టాలనే ఆలోచన లేదు నాదెండ్ల, చెన్నారెడ్డిల లా ఆయనకు అధికారదాహం లేదు ఇప్పటికిప్పుడే ముఖ్యమంత్రి పీఠమెక్కాలన్న తొందర లేదు. కాని, 'కింగ్ మేకర్'గా ప్రత్యేకంలో వచ్చిన విపరీత పరిణామంవల్ల పదవుల కోసం, పనులకోసం తనదగ్గరకు వచ్చే వారికి సరైన న్యాయం చేయలేకపోతున్నా నని ఆయన బాధపడుతున్నట్లున్నారు. ముఖ్యమంత్రి తనకు తగినవిలువ ఇవ్వడం లేదన్నదికూడా ఆయన ఆవేదనకు ఒక కారణం. అందువల్లే ఆయన జనార్దనరెడ్డి వ్యతిరేకశిబిరం నాయకుడిగా మారిపోవలసి వస్తున్నది. స్వల్పవిషయాలలో వీరిద్దరి మధ్య ఏర్పడిన అభిప్రాయభేదాలను, మధ్యకోవున్నవారు మాటలు పోసి, రెచ్చగొట్టి, పెద్దవి చేస్తున్నారు. ఈ వాస్తవం గ్రహించే స్థాయిలో ఇద్దరూ లేరు. జనార్దనరెడ్డిపట్ల పరిశీలనలో ఏ మాత్రం వ్యతిరేకత చూపని దశలో అసమ్మతి ఉద్యమం ప్రారంభించడం సమంజసం కాదని వాదిస్తుండిన రాజశేఖరరెడ్డిని చుట్టు చేరినవారు తమ నోటిదురదతో అసమ్మతి నాయకుడిగాప్రచారం చేస్తున్నారు. అయితే అసమ్మతి ఉద్యమం మొదలు పెట్టినా, పెట్టకపోయినా రాజశేఖరరెడ్డి ఇల్లుమాత్రం ఎమ్మెల్యేలతో కళకళలాడుతున్నది. ఏ గంటలోచూసినా పాతిక మందికి తక్కువ కాకుండా శాసన సభ్యులు ఆయన్ను చుట్టుముట్టి వుంటున్నారు ముఖ్యమంత్రి మెప్పు కోసం అతిగా ప్రవర్తించే ఇంటెలిజెన్స్ అధికారులు కొందరు ఈ ఎమ్మెల్యేల రాకపోకలను చిలవలు పలవలుచేసి, చెప్పి, ఇద్దరునాయకులమధ్య మనస్పర్ధలను పెంచుతున్నారు.

ముఖ్యమంత్రి అంగరంగిక సిబ్బంది పరివర్తన కాంగ్రెస్ శాసన సభ్యులకు తీవ్ర ఆగ్రహం తెప్పిస్తున్నది జనార్దన రెడ్డికి, ప్రజలకుమధ్య వీరు ఇనుపతెర

—కొరవ 10 పేజీలో

## ఎమ్మెల్యేలెంత ఒత్తిడిచేసినా అసమ్మతి ఉద్యమంప్రారంభానికి రాజశేఖరరెడ్డి సుముఖంగా లేడు! ఎందు రాజకీయాలూ విఫలమైనాయి!

## పనిచేయని మెటల్ డిటెక్టర్లను రిపేరు చేయించరుకాని, లోపలకురాబోయే మంత్రులను అవమానిస్తున్నారు ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది!

ఫోన్ : 25473, 23602

R

# రత్నం కోచింగ్ సెంటర్

14/46 ఎ, హరనాథపురం, నెల్లూరు.

1992 EAMCET కు లాంగ్‌టర్మ్
బ్యాచ్ ఆగస్టు 25 నుండి ప్రారంభం

* ఎం.బి.బి.ఎస్./ఇంజినీరింగ్ ప్రవేశపరీక్షకు తెలుగు/ఇంగ్లీషు మీడియంలో ఉత్తమ శిక్షణ
* విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా హాస్టలు వసతి కలదు.
* సీటు కావలసినవారు రూ. 1000/- D.D./M.O. పంపి సీటు రిజర్వు చేసుకొనవలెను.

గమనిక: విద్యార్థినీ విద్యార్థులు డే స్కాలర్స్‌గాకూడా చేరవచ్చును

ఇంటెన్సివ్ కోచింగ్ ప్రోగ్రాంలో చేరదలచినవారు ఇంటర్ మార్కుల లిస్టు మరియు
EAMCET Rank కార్డులతో స్వయంగా డైరెక్టరును సంప్రదించగలరు.

పద్మావతీ రత్నం
కరెస్పాండెంట్



7 తేదీ హైదరాబాదు విమానాశ్రయంలో ప్రధాని శ్రీ పి. వి. నరసింహారావును స్వాగతిస్తున్న ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి, గవర్నర్ కృష్ణకాంత్!

## మీనాక్షిది ముమ్మాటికీ హత్యే!

# కట్టుకున్న భార్యను కర్కశంగా చంపినవాడ్ని ఉరితీయాలి!

మూలపేటలోని సోడె నాగేశ్వరరావు అనబడే నరపశువు భార్య మీనాక్షి (28) 6 తేదీ రాత్రి దారుణహత్యకు గురైంది. న్యాయవాదవృత్తికే కళంకం తెచ్చిన ఈ నీచుడికామె రెండవభార్య.

నాగేశ్వరరావు నెల్లూరీయుడు మూలపేట పొట్టిశ్రీరాములు బొమ్మదగ్గర నివాసం అక్కడే ఇ.ఎస్.ఆర్.ఎం.కాంపౌండులోని ఎలిమెంటరీస్కూలులో టీచర్ గా పని చేస్తున్న సుభద్రమ్మ అనే రాక్షసి ఈ ప్రబుద్ధుడ్ని దత్తతతీసుకొని పెంచుకుంటున్నదట. వీరిరెంత నీచప్రవృత్తి అంటే- తల్లీకొడుకులుగా ప్రపంచానికి చెప్తుంటూనే అక్రమ శారీరక సంబంధం కొనసాగిస్తున్నారట నైతికవిలువలపట్ల అంతటి గౌరవంకలిగిన వీరి ఇంట్లో ఆడపిల్లం తీసికొచ్చింత దుర్భరంగా వుంటాయో ఊహించుకోవల్సిందే.

నాగేశ్వరరావుకు మొదట రాజ్యలక్ష్మి

> మా ప్రత్యేక విలేఖరి

అనే యువతితో పెళ్ళయింది అమ్మ, కొడుకు కలిసి ఆమెను పెళ్ళినాటినుంచే కాల్చుకుతిందం ప్రారంభించారు ఈ వేధింపులకు విసిగిపోయిన ఆమె గతి సంవత్సరం భర్త యింటిముందే మౌన పోరాటం ప్రారంభించింది. దానిమీద అప్పుడు టౌనులో పెద్దగందరగోళం రేగింది. పెద్దమనుషుల మధ్యవర్తిత్వంతో నాగేశ్వరరావు ఇకపై భార్యను సక్రమంగా చూసుకుంటానని హామీయిచ్చి, ఆమె దీక్ష విరమింపజేశాడు. అయినా కాపురం ఎక్కువకాలం కొనసాగలేదు ఆమె విడాకులకోరుతూ కేసు దాఖలుచేసి, ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది

ఆకేసు నడుస్తుండగానే, నాగేశ్వరరావు మూడు మనువుకు సిద్ధపడ్డాడు, కేసు నడుస్తున్నప్పుడు రెండవపెళ్ళి చేసుకోవడం చట్టవిరుద్ధంకాబట్టి విజయవాడకు చెందిన ఒక రిజిస్ట్రారు చేత ఆప్రాంతంలో చేసుకొని, తానొక ఆదర్శ పురుషుడుగా ఆయనకు కల్లబొల్లి కబుర్లుచెప్పి, నిరాడంబరత్వం పేరుతో, ఆయన కుమార్తె మీనాక్షిని మే 28 తేదీ రహస్యంగా వివాహంచేసుకున్నాడు ఈ పెళ్ళిని ఎంత గోప్యంగా వుంచారంటే, తనీసం వాడు నివసిస్తున్న ఇంటి ఇరుగు పొరుగువారికి కూడా పెళ్ళి సంగతి తెలియలేదట తల్లీకొడుకులనబడే ఈ కామాంధులిద్దరూ మీనాక్షిని పెళ్లినాటినుంచి గది బయటకు రానిచ్చేవారు కాదట. తాము బయటకువెళ్ళేటప్పుడు ఇంటికి తాళం పెట్టేవారట చుట్టుప్రక్కలవారికి లోపల మూడవమనిషి వున్నసంగతే తెలియకుండా జాగ్రత్త పడ్డారు.

లోపల ఆ అమాయక యువతి వీరిద్దరి చేతిలో ఎన్ని చిత్రహింసలకు గురైందో ఎవరికీతెలియదు. పెళ్ళినాటినుంచి ఆమె తన తల్లిదండ్రులను ఒకేఒక జాబు వ్రాసిందట. అందులో వారిని నెల్లూరుకురమ్మని పిలుస్తూ తన అత్తఎదుట తనను తిట్టమాట్లాడితేతప్ప, తనకు క్షేమంకలగదని వ్రాసిందట.

జూలై 6 తేదీ రాత్రి పసిమొగ్గ లాంటి మీనాక్షిని చిత్రహింసలుపెట్టి చంపేసినట్లు

—తరువాత 7 పేజీలో


## GARDEN FOR SALE

80 acres well developed Mango garden of 6 years age 23 kms from Kavali Road Facing Ample water from Electrified bore wells. Total/Part sale Contact :

I. PULLAM RAJU
10-32-8E 3rd line
Co-operative Colony, Kavali-1



### సంతాపం

మాకు అత్యంత ఆప్తుడు

## గడ్డం పెంచలురెడ్డిగారు

అకస్మాత్తుగా స్వర్గస్థులైనందుకు చింతిస్తూ, వారి ఆత్మకు భగవంతుని సన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తున్నాము వారి కుటుంబానికి మా సానుభూతి.

-మజ్జిగ చంద్రమౌళిరెడ్డి,
ధర్మకర్త, శ్రీ వేణుగోపాలస్వామివారి దేవస్థానం, నెల్లూరు


# వెంకటగిరి హరిజన యువతి చావులో డాక్టర్ ప్రమేయం?

వెంకటగిరి సమీపంలోని రాజీపేట దగ్గర ఒక పాడుబడిన బావిలో శవంగా తేలిన అరవ వీరమ్మ (19) అనే యువతి చావులో, ప్రభుత్వ వైద్యశాల డెంటిస్టు డాక్టర్ శ్రీనివాసులురెడ్డి ప్రమేయంవుందని సిరిసిల్ల ఎమ్మెల్యే శ్రీ ఎన్. వి. కృష్ణయ్య అనుమాన పడుతున్నారు. ఎన్. వి. కృష్ణయ్య వెంకటగిరీయుడే!

వీరమ్మ హరిజన యువతి; తల్లిదండ్రులు లేరు. నెల్లూరులో మేనత్తమాత్రం వుందట వెంకటగిరిలోనే డాక్టర్ శ్రీనివాసులురెడ్డి ఇంట్లో పనీపాటా చేస్తుండేదట ఆమె తేర్ప్రీ యువతిగా వున్నట్లుంది. కొందరు యువకులతో సన్నిహితంగా మెలిగేదట. జూన్ 27 తేదీ రాత్రి ఆమె శవం బావిలో కనపడింది. అంతకు నాలుగురోజుల క్రితంనుంచే బావిలో శవం వున్నదని చుట్టుప్రక్కలవారు గమనించారట కాని, ఎవరూ దానిజోలికి పోలేదు,

పోలీసులంతు విషయంతెల్పి, శవాన్ని బయటకుతీసి, పూడ్చిపెట్టారు. వీరమ్మ మేనత్తవచ్చి విషయం తెలుసుకొని వెంకటగిరికి వచ్చేసరికి, అంతా అయిపోయింది. ఆమెను ఎవరోచంపి బావిలో పడవేసి వుంటారని అనుమానం. అక్రమ సంబంధాల కారణంగానే ఇది జరిగివుండవచ్చునని సందేహం. డాక్టర్ ఇంట్లో పనిచేస్తుండి కాబట్టి ఆమెకు డాక్టరుతో సన్నిహిత్యం వుండవచ్చు అనుకున్నారు కాబట్టి, సహజంగానే ఆయనపైనే అనుమానం మళ్ళింది. శ్రీ ఎన్. వి. కృష్ణయ్య జోక్యంతో శవాన్ని వెలికితీసి, శవపరీక్ష జరిపించబోతున్నారు. పోలీసు గట్టిగా కృషిచేస్తే నిజం బయటకురాకుండా పోదు

### లేబూరు తిరునాళ్ళ

ఇదుకూరుపేట మండలం లేబూరు లోని శ్రీ గంగాలమ్మ దేవస్థానం తిరునాళ్ళ 19 తేది మొదలై 26 తేదీవరకు

## జిల్లావార్తలు

జరుగుతుంది భక్తులను ఆహ్వానిస్తున్నారు ధర్మకర్త శ్రీ మన్నెమాం రమణారెడ్డి.

### కావలి హైస్కూలులో పాతికవేలు గల్లంతు

కావలి సర్వోదయ బాలుర హైస్కూలులో ఉపాధ్యాయులకు సంబంధించిన ఎల్.ఐ.సి. పి.ఎఫ్.ల సొమ్ము 25 వేల వరకు గల్లంతైనట్లు తెలిసింది. అదే స్కూలులో క్లర్క్‌గా పనిచేస్తున్న

—తరువాత 8 పేజీలో


# శ్రీవారి కాలని

## నెల్లూరు

ఒకప్లాటు విస్తీర్ణం 33⅓ అం. (60×40)
రు. 5000/- మాత్రమే

అందరికి అందుబాటులో అతితక్కువ ధరలో అన్నివసతులు కలిగి విశాలమైన రోడ్లు, పడమరవైపున సింహపురి పబ్లిక్ స్కూలు దక్షిణంవైపున విమాన ఆశ్రయమునకు స్థలము కేటాయించియున్నారు ప్లాటు ఒక్కొక్కటి రు. 5000/-లు మాత్రమే. అన్నివసతులు కలిగి అతితక్కువ ధరలో, నెల్లూరుకు అతిదగ్గరలో ప్లాట్లు అమ్ముచున్నాము. మా శ్రీవారి కాలనీలో మంచినీళ్ళ సౌకర్యము, కరెంటు వసతి, మరియు విశాలమైన రోడ్లు టౌన్‌బస్ సౌకర్యము కలదు. మా శ్రీవారి కాలని ఈశాన్యభాగములో నెల్లూరు చెరువు కలదు అన్నిప్లాట్లు వాస్తుప్రకారంగానే వేయించియున్నాము.

మా శ్రీవారి కాలనిలో ఇల్లు నిర్మించుకొనుటకు 15% వడ్డీతో లోను ఏర్పాటు చేయగలము.

బి. గంగాధరరెడ్డి,
మేనేజింగ్ పార్టనర్ ☎ 27654

## శ్రీ వెంకటరమణా ఎంటర్ ప్రైజెస్

శ్రీ వెంకటరమణ బిల్డింగ్స్
పొగతోట :: నెల్లూరు-1.

ముఖ్యగమనిక. మా శ్రీవారి కాలనీలో ప్లాట్లు చూచుటకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వాహన సౌకర్యము కలదు మీరు స్థలము చూచి మీకు నచ్చితే మీ కుటుంబసభ్యులకు ఒక్కొక్కరికి ఒక్కొక్కప్లాటు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము

### విజ్ఞప్తి

నెల్లూరు పట్టణ యూనియన్ ఆఫీసేర్లకు మరియు N.G.O's Teachers, R.T.C. యూనియన్లకు మరియు ఇతర యూనియన్ ఆఫీసర్లకు విజ్ఞప్తి, మీరు ఒకసారి మా ప్లాటుచూచి మీకు నచ్చితే మీకు కావలసినన్ని ప్లాట్లు ఒకేచోట ఇవ్వగలము.

## నెల్లూరు నలుచెరగుల్లో
### విమర్శకుడు

### ముఖ్యమంత్రి రాక

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ఈ నెలాఖరులో నెల్లూరు రావచ్చని అనధికార వర్తమానం. నెలాఖరన్నది ఆగస్టు మొదటివారమైనా కావచ్చు, చివరివారమైనా కావచ్చు. ఇంకా తేదీలు ఖరారుకాలేదు.

### మంత్రిగారు రానేలేదు

రాష్ట్రస్థాయి పొదుపు ఉద్యమ వారోత్సవాల ప్రారంభించడానికి 9 తేదీ నెల్లూరు రావలసిన విద్యుత్‌మంత్రి శ్రీ నంగిరెడ్డి వెంకటరెడ్డి అనారోగ్యకారణంగా నెల్లూరుకు రాలేదు. ఆయనతోపాటు ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ హెచ్.కె. బాబు, పొదుపు డైరెక్టర్ డాక్టర్ ఆర్. పాండురంగారావులుకూడా గైర్హాజరైనారు. ఎంతో ఆర్భాటంగా, కష్టపడి సంగాఏర్పాట్లు చేసిన నెల్లూరు డైరీ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జెలదాన సురేష్‌రెడ్డి, పొదుపు శాఖ అధికారులు గంటలో, రానొక్కడే ఒక్కడే అయి కార్యక్రమం జరిపించేశారు.

### ఇరాక్‌లో సేవ చేయా లనుకుంటున్నారా...?

పశ్చిమ దక్షిణంగా ఎక్కడ, ఎప్పుడు ఉపద్రవం జరిగినా, అందులో బాధితులైన అభాగ్యులను ఆదుకోవడానికి ఐక్యరాజ్యసమితి ఏర్పరచిన 'ఫెసిమైల్' సంస్థ ఇరాన్, ఇరాక్, టర్కీలలో సేవ చేయడానికి కార్యకర్తలను ఆహ్వానిస్తున్నది. యుద్ధాలు, ఇతర వైపరీత్యాలవల్ల నిరాశ్రయులైన వారికి, శరణార్థులకు సేవ చేయడం ఈ కార్యకర్తల కర్తవ్యం. బ్రహ్మచారులైతే నెలకు 900 డాలర్లు (రూ 28000 లు). వివాహితులైతే 1887 డాలర్లు (రూ 84000 లు) గౌరవ వేతనంగా ఇస్తారు. ఇతర వసతులుంటాయి. ప్రతి కార్యకర్త 8 మాసాలు పనిచేయాలి. వైద్యం, పరిసరాల పరిశుభ్రత, శిశుపోషణ, సూక్ష్మ, రేడియో టెక్నీషియన్లు తదితర రంగాలలో నిపుణులకు ప్రాధాన్యత వుంటుంది.

అరుదైన మానవసేవచేసే ఈ అవకాశం పొందగోరేవారు- రోటరీ గవర్నర్ జె. వి. రెడ్డిగారిని, గాంధీనగర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి దరఖాస్తు చేసుకోవచ్చు.


## కావలిలో షాపులకు స్థలం అమ్మబడును

కావలి ట్రంకురోడ్డులోని ఒంగోలు బస్టాండు సెంటరునందు ఆంధ్రా బ్యాంకునకు ఉత్తరమున ఉన్న షుమారు 45 అంకణముల స్థలంలో పడమర ట్రంకురోడ్డు ఉత్తరమున రోడ్డు కలిగి షాపింగ్ కాంప్లెక్సులకు, ఆఫీసులకు హోటళ్ళు మరియు అనువైన వ్యాపార సంబంధ నిర్మాణమునకు అనువైన స్థలము షుమారు 30 అంకణముల మిద్దె కట్టుబడి (లాడు) గల 4 షాపు కొట్లు అమ్మబడును. వివరాలకు :

| | |
|---|---|
| టి. కన్నయ్య | కేతిరెడ్డి వరదారెడ్డి |
| పద్మప్రియ టెక్స్‌టైల్స్ | సర్వాయపాళెం (పోస్టు) |
| ట్రంకురోడ్డు కావలి | కావలి మండలం |
| ఫోన్ : 311 | ఫోన్ : 264 |


### నాగేశ్వరరావు ఇంకా దొరకలేదు

5 తేదీ రాత్రి జరిగిన మీనాక్షి హత్యలో నిందితుడిగా భావిస్తున్న న్యాయవాది బోరె నాగేశ్వరరావు ఇంకా పరారీలోనే వున్నాడు. టౌనులోనే ఎవరింట్లోనో తలదాచుకొని, పోలీసులకు దొరకకుండా నేరుగా కోర్టులో లొంగిపోవడానికి ప్రయత్నిస్తున్నారని వినికిడి. పోలీసులు మెళకువగా వుండకుంటే చేప వలనుంచి జారిపోతుంది.

హత్య జరిగినరోజు ఎలిబీ సృష్టించుకోవడంకోసం నాగేశ్వరరావు తనపేరుతో కోర్టులో మెమో దాఖలుచేయడం, బ్యాంకు నుంచి డబ్బు డ్రాచేయడం వంటి పనులు చేశాడట. కేసు దర్యాప్తులో పోలీసులు ఇటువంటివాటిపైకూడా ఒక కన్నేసి పకడ్బందీగా వ్యవహరించడం అవసరం.

### పత్తి రవీంద్రబాబు కాంగ్రెస్ ప్రవేశం

మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పత్తి రవీంద్రబాబు తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ ప్రవేశం చేశారు. 6 తేదీ సాయంత్రం ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి గౌరవార్థం తన ఇంటిలో తేనీటివిందు ఏర్పాటుచేసి, దానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిని ఆహ్వానించి, వారిద్దరిసమక్షంలో తాను కాంగ్రెస్ తీర్థం సేవించారు.

రవీంద్రబాబు తెలుగుదేశంపార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెల్చారు. శ్రీ తేగ నారసింహారెడ్డితో రాజకీయ స్నేహం ప్రారంభించి, వ్యాపార భాగస్వామ్యం నడిపారు. అయితే మాగుంట సుబ్బరామరెడ్డిగారికి ఒంగోలు టికెట్ రావడంతో తెలుగుదేశానికి గుడ్‌బై చెప్పకతప్పలేదు; పాత స్నేహాలూ మాసిపోయాయి.

బాబు ఇప్పటివరకు వ్యాపారానికిపోను మిగిలిన సమయంలో రాజకీయాల్లో తిరిగే పార్ట్‌టైం పొలిటీషియన్ మాత్రమే. సుబ్బరామరెడ్డిగారి సాహచర్యం వల్ల వ్యాపారానికి తిలోదకాలిచ్చి పాలిటిక్స్‌ను పుల్‌టైం జాబ్‌గాస్వీకరిస్తారనుకుంటాము.

### డాక్టర్ శ్రీధర్ ఫిన్లాండు వెళ్ళాడు

ఫిన్లాండులో జరగనున్న ప్రపంచ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనడానికి నెల్లూరీయుడు, డాక్టర్ ఎం. శ్రీధరరావు బయల్దేరి వెళ్ళారు. ఆయన భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.

శ్రీధర్‌రావుకు మొదటినుంచి వైద్యవృత్తితోపాటు, ఆటలపైకూడా మక్కువ. ఆ మోజే ఆయన్నిరోజు జాతీయ క్రీడాకారుడ్ని చేసింది. శ్రీధర్ విజేతగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తున్నాము.

### నెల్లూరు విద్యార్థి అపూర్వ ప్రతిభ

నెల్లూరుకు చెందిన డాక్టర్ ఆల్లాడి మోహన్, ఢిల్లీ స్థాయిలో నెల్లూరు జిల్లా ప్రతిష్ఠను పెంచారు. మోహన్ ఇటీవలనే వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రథములుగా మెడిసిన్ కోర్సు ఉత్తీర్ణులైనాడు. పైపెచ్చు, ఆ యువకుడికి ఎం బి బి ఎస్ లో ప్రతి సబ్జక్టులో విడివిడిగా బంగారు పతకాలు వచ్చాయి.

—తరువాత 7 పేజీలో


## ఇంటి స్థలము అమ్మబడును

నెల్లూరు పెద్దబజారు దాటివారి వీధినందు డోర్ నం. 32/257 కల 29 అంకణముల స్థలము, అందులో కొంతభాగము కట్టుబడి కలిగిన ఇల్లు అమ్మకమునకు కలదు. వివరములకు .

టి. వి. ఆటోజెరాక్స్
S. G. M. బస్టాండ్ ఎదురుగా
సుబేదారుపేట రోడ్, నెల్లూరు-1 ఫోన్ : పి.పి. 27874



# Dr• C. V. Raman Junior College

నెల్లూరుజిల్లాలో 1991_92 విద్యాసంవత్సరమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వముచే గుర్తింపు పొందిన
మొట్టమొదటి విద్యాసంస్థ Rc. No. 68 E_3-2/91-92, Dt. 2-7-91

జూనియర్ ఇంటర్ మీడియట్ సైన్స్ గ్రూపులో చేరగోరు విద్యార్థినీ విద్యార్థులకు సువర్ణావకాశం.

కళాశాలల్లో సీట్లుదొరుకుట కష్టతరముగానున్న ఈ రోజులలో సైన్స్ గ్రూపులో చేరవలెనన్న కోరికయున్న విద్యార్థినీ విద్యార్థులను దృష్టిలో వుంచుకొని ఈ విద్యాసంవత్సరం Dr. C. V. Raman జూనియర్ కళాశాల స్థాపించడం జరిగింది.

మన కళాశాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వముచే గుర్తింపు లభించినదని తెలియజేయుటకు మేమెంతో సంతోషిస్తున్నాము. ప్రభుత్వ కళాశాలల్లో కంటే మించి అన్ని సౌకర్యాలతోపాటు, ఉన్నతస్థాయిలో విద్యాబోధన జరుపవలెనన్న సదుద్దేశ్యంతో ఈ సంస్థను స్థాపించడం జరిగింది.

- M.P.C. మరియు Bi.P.C. గ్రూప్‌లకుమాత్రమే ప్రవేశము.
- తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలలో శిక్షణ.
- అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం
- చక్కటి ప్రయోగశాల, గ్రంథాలయ వసతులు.
- అప్లికేషన్లు ఇవ్వబడుచున్నవి.
- అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్‌లకు రు. 10/-లు చెల్లించి పొందవలయును.
- మన కళాశాల నెల్లూరు నడిబొడ్డులోనే యున్నది.

అప్లికేషన్లు విక్రయించుటకు ఆఖరు తేది: 15-7-91
పూర్తిచేసిన అప్లికేషన్లు స్వీకరించుటకు ఆఖరు తేది: 20-7-91
తరగతులు ప్రారంభమగు తేది: 25-7-91

**T. V. RAMANA REDDY,**
(Rtd Manager V. R. College)
MANAGER,
Dr. C. V. Raman Junior College,
Tekkemitta, Nellore. Phone: 23367.

**K. MADHUSUDHANA REDDY,**
M. Sc., (M. Ed.,)
President & Correspondent
Jawaharlal Nehru Road, Nellore-1

# సంతాపం



మాకు కొండంత అండగా వుండిన

## గడ్డం పెంచలు రెడ్డిగారు

అధ్యక్షంవారివీధి–నెల్లూరు.

30-6-91 తేది ఆదివారం అకాలంగా స్వర్గస్తులైనారు.
వారికి మా శ్రద్ధాంజలి ఘటిస్తూ-
వారి కుటుంబానికి
మా ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నాము.

బి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి. చెన్న కేశవులు. రమేష్

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin RyotPress-Nellore